## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

وَلَقَدۡ صَرَّفۡنَا لِلنَّاسِ
فِیۡ ہٰذَا الۡقُرۡاٰنِ مِنۡ کُلِّ مَثَلٍ ۫
فَاَبٰۤی اَکۡثَرُ النَّاسِ اِلَّا کُفُوۡرًا
(بنی اسرائیل:90)

**అనువాదం: ఈ ఖుర్ఆన్ నందు లోకుల కొరకు మేము నిదర్శనములను త్రిప్పి త్రిప్పి వివరించి యున్నాము. అయినను పలువురు కేవలము కృతఘ్నత తెలుపుచు నిరాకరించిరి.**

**(బనీ ఇస్రాయీల్: 90)**


بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

**సంపాదకులు:** సయ్యద్ రసూల్ నియాజ్

**ఉపసంపాదకులు:** ముహమ్మద్ అక్బర్

# బదర్

(Telugu)వార పత్రిక ఖాదియాన్

Weekly **BADAR** Qadian

సంపుటి: **8**

సంచిక : **40**

వార్షిక చందా 600/-రూ॥

www.akhbarbadrqadian.in

**05 అక్టోబర్ 2023 క్రీ, శ. 18 రబీఉల్ అవ్వల్ 1445 హి,ఖ. 05 ఇఖా 1402 హి, శ.**


## అహ్మదియ్యా వార్తలు

సయ్యిద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యిదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ
وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ

**మాచేత ప్రేమించబడాలని, భక్తిపారవశ్యంతో మేము చేయునట్టి మా దుఆలు వారి పక్షములో ఆకాశం నందు అంగీకరించ బడాలని ఎవరైన కోరుకున్నచో వారు ధార్మిక సేవా దృక్పథపు సామర్థ్యములను కల్గియున్నారనే నమ్మకాన్ని మాకు కల్గించాలి.**

---

**సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ మరియు మహ్దీయే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఉపదేశాలు.**

### ఏకాంతం మరియు సమ్మేళనం

హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ (అ) ఏకాంతంను చాలా ఇష్టపడేవారు. ఈ విషయాన్ని గూర్చి ఇలా తెలిపారు:

" ఏకాంతం మరియు సమ్మేళనం ఈ రెండింటిలో నీవు దేనిని ఇష్టపడుతావో దానిని ఎంచుకొమ్మని ఒకవేళ అల్లాహ్ తాలా నాకు అవకాశాన్ని కల్పించినచో ఆ పవిత్రమైన అల్లాహ్ ప్రమాణం! నేను ఏకాంతాన్నే ఎంచుకుంటాను. అతడే నన్ను ఈ విశాలమైన ప్రపంచపు మైదానాలలోకి తీసుకవచ్చాడు. ఏకాంతంలో నాకు లభించే అనుభూతిని అల్లాహ్ తప్ప మరెవరు ఎరుగరు. సుమారు నేను 25 సంవత్సరాల పాటు ఏకాంతంలోనే గడిపాను. కీర్తి ప్రతిష్టలతో కూడిన సింహాసనంపై కూర్చొవాలనే ఆలోచన నాకు ఒక్క క్షణం కూడ రాలేదు. ప్రజల మధ్య కూర్చొని ఉండడం (కాలయాపన చేయడం) స్వాభావిక పరంగా నాకు ఏ మాత్రం ఇష్టముండదు. నేడు అల్లాహ్ ఆదేశంతో తప్పనిసరిగా కూర్చుంటున్నాను. మరల ఇలా తెలిపారు. నేను ఆరుబయట కూర్చొవడం, కాలినడకకు వెళ్ళడం, ప్రజలతో సంభాషణల పరంపరను కొనసాగించడం వంటివన్నియు అల్లాహ్ తాలా యొక్క ఆదేశానుసారంగానే కొనసాగుచున్న కార్యక్రమాలు.

### ధార్మిక సేవకులే మా దుఆలకు అర్హులు.

దైవ (కార్యానికి) సహాయం అందించుటకు ఎవరైన కలం సహాయం చేసిన, ప్రయత్నించిన వారిని హుజూర్ (అ) చాలా గౌరవించేవారు. ఈ విషయాన్ని గూర్చి ఇలా తెలిపారు:

"ఒకవేళ ఎవరైన ధార్మిక ఔన్నత్యాన్ని నిరూపించుటకై ఒక్క పదాన్ని వెలికి తీసి మాకు అందించినా కూడ మేము ఆ పదాన్ని ముత్యాలు, అష్రఫీ సంచుల కంటే అధిక విలువైనదిగా భావిస్తాము. మాచేత ప్రేమించబడాలని, భక్తిపారవశ్యంతో మేము చేయునట్టి మా దుఆలు వారి పక్షములో ఆకాశం నందు అంగీకరించ బడాలని ఎవరైన కోరుకున్నచో వారు ధార్మిక సేవా దృక్పథపు సామర్థ్యములను కల్గియున్నారనే నమ్మకాన్ని మాకు కల్గించాలి. పదే పదే ప్రమాణం చేసి ఇలా తెలిపారు. మేము ప్రతి వస్తువును కేవలం అల్లాహ్ తాలా ప్రీతి కొరకే ఇష్టపడు చున్నాము. భార్య అయినా, పిల్లలు అయినా, మిత్రులైనా అన్నియు అల్లాహ్ ప్రీతిని ఆకాంక్షించే నెరవేర్చు తున్నాము.

**(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 423, ప్రచురణ ఖాదియాన్ 2018)**

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### ఒకవేళ నగదు దొరికినప్పుడు.

(2426) ........

హజ్రత్ సయ్యద్ జైనులాబిద్దీన్ వలి ఉల్లాహ్ షా రజి గారు పై హదీస్‌ను విశ్లేషిస్తూ ఈ విధముగా పేర్కొన్నారు. ఒకవేళ నగదు రూపంలో ఏదైన సంచి లేదా మూట వంటివి దొరికినచో వాటిని దాచిపెట్టడానికి వీలుంటుంది కావున అవి దొరికిన వ్యక్తి వాటి యజమాని దొరుకునంత వరకు వాటిని తన వద్ద న్యాసముగా దాచిపెట్టవలెను. కావున రెండు సంవత్సరాల తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అట్టి వ్యక్తికి ఇచ్చిన ఆదేశవేమనగా, అష్రఫీల సంచిని, సంచికి కట్టిన మూతికట్టును, జాగ్రతగా భద్రవర్చవలెను. ఆపై అష్రఫీలను లెక్కించి మొత్తాన్ని గుర్తుంచు కోవలెను. తద్వారా వాటి యజమాని ఎప్పుడు వచ్చినా కూడ ఆ సంచిని, మూటి కట్టు దారాన్ని, మరియు అష్రఫీలను అతనికి తిరిగి ఇచ్చి వేయవలెను. ఈ మధ్య కాలంలో దొరికిన వ్యక్తి ఆ నగదును తన అవసరాల కోసం ఖర్చుచేసుకోనుటకు అనుమతి ఉండును. దొరికిన వస్తువు న్యాసముగా భావించ వలెను. అట్టి వాటి నుండి తాత్కలిక ప్రయోజనాన్ని పొందుటకు కూడ హుజూర్ (స) రెండు సంవత్సరాల వ్యవధి తరువాతనే అనుమతినిచ్చారు.

**(సహి బుఖారి, కితాబుల్ లుఖ్త, సంపుటి 4, ప్రచురణ 2008, ఖాదియాన్.)**

**యస్ అలూనక అని ర్రూహి ........ వారు నిన్ను ఆత్మను గూర్చి ప్రశ్నిస్తారు.**

---

**హజ్రత్ మౌల్వీ నూరొద్దిన్ సాహెబ్ రజి గారు "రూహ్" అనే పదానికి పవిత్ర ఖుర్ఆన్ అని పేర్కొనేవారు. ...**

**హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎంతో స్పష్టముగా, వివరముగా ఈ సూక్తిని గూర్చి గొప్పగా విశ్లేషించారు... .**

**(గత సంచికత తరువాత)**

ఆత్మ అంటే ఏమిటి? అని ప్రజలు ప్రశ్నిస్తుంటారు అని ఈ సూక్తిలో తెల్పడం జరిగింది. దీనిని గూర్చి అహదీస్‌లలో అనేక కథనాలున్నాయి. యూదులు ఈ ప్రశ్నను మదీనాలో అడిగారని కొందరు వ్రాసారు. కానిఈ అధ్యాయం మక్కాలో అవతరించిందని అట్టి కథనానికి భిన్నమైన ఆధారాన్ని చూపడం జరుగుతుంది. అయితే ఈ అధ్యాయానికి చెందిన కొన్ని సూక్తులు మదీనాలో అవతరించాయని వారు ప్రతి సమాధానంను ఇస్తుంటారు. (కాని నేను ముందుగా పైన తెల్పినట్లుగా ఈ సమాధానాలు సరైనవి కావు.)

కొందరు మాత్రం ఈ ప్రశ్నను ముందుగా మక్కాలో అడిగారు, ఆ తరువాత మరల మదీనాలో కూడ అడగడం జరిగింది అని పేర్కొన్నారు. అబ్దుల్లాహ్ బిన్ మస్‌వూద్ రజి గారి కథనము ప్రకారం ఈ ప్రశ్న మదీనాలో అడగడం జరిగింది. ఆశ్చర్య కరమైన విషయమేమనగా ఆ ఉల్లేకుడే ఈ అధ్యాయం మక్కాలో అవతరించింది అని కూడ తెలిపారు. ఈ విభిన్న కథనాలను చూసినచో ఈ ప్రశ్నను రెండవ సారి మదీనాలో అడిగి ఉండ వచ్చునని కొందరు సమాధానంగా పేర్కొన్నారు.

కాని ఎవరైతే ఈ అధ్యాయము మక్కాలో అవతరించిందని పేర్కొన్నారో వారు మాత్రం " మక్కాకు చెందిన కొందరు వ్యక్తులు మదీనాకు వెళ్ళారు. అక్కడికి చేరుకున్న తరువాత వారు యూదులతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను గూర్చి ప్రస్తావించుతూ మాలో ఫలాన వ్యక్తి ప్రవక్తుత్వ ప్రకటన చేశారు. కావున వారు సత్యవంతులా? కాదా? తెలుసుకోవడానికి మేము వారిని ఎలాంటి ప్రశ్నలను అడగాలి? అని అడిగితెలుసుకున్నారు.. అందుకు వారు ఆత్మ, కఅఫ్ యొక్క అనుచరులు, జుల్ ఖర్నైన్‌లను గూర్చి ప్రశ్నించండి అని సలహా ఇచ్చారు. కావున వారు తిరిగి మక్కాకు వచ్చిన తరువాత ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంను ఆయా అంశాలను గూర్చి ప్రశ్నించారు. అప్పుడు ఈ సూక్తిఅవతరించింది"అని పేర్కొన్నారు.

నా దృష్టిలో మొదటిసారి మక్కాలోనే ప్రశ్నించడం జరిగింది. మరియు మక్కాలోనే అందుకు సమాధానం ఇవ్వబడింది. బహుశా మదీనాలో కూడ యూదులు ఆ ప్రశ్ననే మరల అడిగి ఉండ వచ్చును. ఖచ్చితముగా అడుగవచ్చును. ఎందుకనగా యూదుల నాయకుడిని అడిగి తెలుసుకున్నప్పుడు తప్పకుండా వారు కూడ ప్రశ్నించే ఉంటారు. అంతేగాని ఈ సూక్తి మరల అవతరించింది అనే కథనము మాత్రం సరికాదు. మదీనాలో రెండవసారి ఈ ప్రశ్న అడిగినప్పుడు రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సమాధానంగా ఆ సూక్తినే చదివి వినిపించ వచ్చును. ఈ ఘటనను ఒక కథకుడు ఉల్లేఖించగా, మరొకరు బహుశా ఆ ప్రశ్నకు సమాధానంగా ఈ సూక్తి మదీనాలో అవతరించింది అని భావించి ఉండవచ్చును.

**(తఫ్సీరే కబీర్, సంపుటి 4, పుట 380, ప్రచురణ 2010 ఖాదియాన్.)**

ఈ సంచికలో......


1. అహ్మదియ్యా ముస్లిం జమాఅత్‌పై హైదరాబాద్‌కు చెందిన మున్సిఫ్ పత్రిక చేసిన ఆరోపణలకు సమాధానాలు 3వ భాగం........ పుట 2లో.

2. 28 ఏప్రిల్ 2023 కు చెందిన హుజూర్ అన్వర్ గారి జుమా ప్రసంగం ............. పుట 3లో.

3. హుజూర్ అన్వర్ గారి జర్మని పర్యటన ........10వ పేజిలో.



జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

لَا اِلٰهَ اِلَّا اللّٰهُ مُحَمَّدٌ رَّسُوْلُ اللّٰهِ

(3వ భాగం)

”مجھ کو کافر کہہ کے اپنے کفر پر کرتے ہیں مہر
یہ تو ہے سب شکل ان کی ہم تو ہیں آئینہ دار“

(منظوم کلام حضرت مرزا غلام احمد قادیانی مسیح موعود و مہدی معہود علیہ السلام)

## అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌పై హైదరాబాద్ మున్సిఫ్ పత్రిక చేసిన ఆరోపణలకు సమాధానాలు.

**(గత సంచిక తరువాత)**

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంకు అల్లాహ్ తాలా ఉనికి మరియు అతని సుగుణాల పట్ల ఉన్న అమితమైన అభిమానం వలన వారు (అ) త్రైత్రీక సిద్ధాంతాన్ని కల్గిన క్రైస్తవులతో సంధి చేసుకోవడమనేది అసాధ్యం.

– హుజూర్ (అ) క్రైస్తవుల దేవున్ని ఖుర్‌ఆన్ మరియు అహదీస్‌ల పరంగా, వివేకం పరంగా, బైబిల్ పరంగా, చారిత్రాత్మక ఘట్టాల పరంగా నిర్జీవుడిగా నిరూపించారు. దీని వలన క్రైస్తవ ధర్మ సిద్ధాంతాలన్నియు ఒక్కసారిగా కుప్పకూలి పోయాయి. ఎందుకనగా క్రైస్తవుల పునాధి హజ్రత్ ఏసుక్రిస్తూ అలైహిస్సలాం సజీవంగా ఉన్నారనే సిద్ధాంతంపైనే ఆధారపడి ఉన్నది. కావున హజ్రత్ ఏసు క్రీస్తు అలైహిస్సలాం మృతి చెందారని నిరూపించినచో క్రైస్తవ ధర్మమే కనుమరుగైపోతుంది. పైగా హుజూర్ అలైహిస్సలాం ఏసుక్రీస్తును మరణించనీయ్యండి. అందులోనే ఇస్లాం జీవనం ఉన్నది అని ముసల్మానులకు కూడ నచ్చజెప్పారు. ఒకానోక కాలంలో క్రైస్తవ ఫాద్రీలు హజ్రత్ ఏసుక్రీస్తు ఆకాశంపై సజీవంగా ఉన్నారు, మరి మీ విశ్వాసం మేరకు మీ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం పరమపదించి ఈ భూలోకంలోనే సమాధి చేయబడ్డారు.కావున ఈ ఇరువురిలోఎవరు గొప్పవారు? అనే ప్రశ్నల ఆయుధాలను సంధించి లక్షాలాది ముసల్మానులను క్రైస్తవులుగా మార్చినారు. ముసల్మానుల వద్ద ఈ ప్రశ్నకు సమాధానం లేకున్నా కూడ క్రైస్తవుల దేవుడైన ఏసుక్రీస్తును ఎందుకు నిర్జీవుడిగా పేర్కొంటున్నారని ముసల్మానులే అధికముగా బాధపడేవారు.

–హుజూర్ అలైహిస్సలాం హజ్రత్ ఏసుక్రీస్తు అలైహిస్సలాం మృతి చెందారని నిరూపించడమే గాకుండా వారి సమాధి శ్రీనగర్‌లోని ఖానియార్ వీధిలో ఉన్నట్లుగా కూడ ఆధారాలను చూపించారు.

–హుజూర్ అలైహిస్సలాం ఎంతో బలమైన ఆధారాల ద్వారా క్రైస్తవుల ప్రాథమిక సిద్ధాంతమైన త్రైత్రీక సిద్ధాంతాన్ని అసత్యమని నిరూపించడమే గాకుండా క్రైస్తవ ధర్మ పునాదులనే కదిలించివేశారు.

–హుజూర్ అలైహిస్సలాం పాప పరిహారమునకై రక్తాన్ని చిందించు సిద్ధాంతాన్ని ఆధారాలతో ఖండించడమే గాకుండా అట్టి సిద్ధాంతాన్ని మరల నిలబడకుండా చేశారు.

–క్రైస్తవ ఫాద్రీలతో గొప్పగొప్ప వాగ్వివాధనలు చేశారు. వారికి ఇస్లాం, ఖుర్‌ఆన్ మరియు హజ్రత్ ముహమ్మద్ ముస్తఫా సల్లల్లాహు అలైహి వసల్లం గారి సత్యనిదర్శనాలను చూపించడమే గాకుండా ఒకదానికంటే మరొక గొప్ప గొప్ప చాలెంజ్‌లు కూడ చేశారు. ఫలితముగా హుజూర్ అలైహిస్సలాం ముందు నిలబడుటకు ఏ ఫాద్రికి కూడ ధైర్యసహసాలు లేకుండపోయాయి.

–హుజూర్ అలైహిస్సలాం ఫాద్రీలకు (దజ్జాల్) మోసగాళ్ళు అని నామకరణం చేయడమే గాకుండా, వారి మోసపూరిత విధానాలను కూడ విపులీకరించి చూపారు. నిజానికి ముసల్మానులు దజ్జాల్ అంటే ఏదో వింత జంతువని భావిస్తారు. కాని క్రైస్తవ ఫాద్రీలే నిజమైన (దజ్జాల్) మోసగాళ్ళు అని నిరూపించారు.

–హుజూర్ అలైహిస్సలాం క్రైస్తవుల మహారాణి అయిన రాజకుమారి విక్టోరియాకు కూడ ఇస్లాం సందేశాన్ని అందించారు. హుజూర్ (అ) ఇలా వ్రాసారు: “ ఒకవేళ విక్టోరియా మహారాణి గారు నా ప్రకటనకు బలపర్చుటకు ఏదేని సంకేతాన్ని చూడాలనుకున్నచో నిర్ణయిత సమయం నుండి ఒక సంవత్సరం పూర్తి కాకముందే ఆ సంకేతం బహిర్గతమవుతుందని నేను ఖచ్చితముగా తెల్పుచున్నాను. అంతేగాకా వీరి పాలన సమయం మొత్తం ప్రజలందరు ఆరోగ్యముగా, సు:ఖ సంతోషాలతో ఉండాలని కూడ దుఆ చేస్తాను. ఒకవేళ ఎలాంటి సంకేతం బహిర్గతం కానిచో, ఒకవేళ నేను అసత్యుడనని నిరూపించబడినచో మహారాణి విక్టోరియా గారి ఆస్థానంలో నాకు ఉరి శిక్ష విధించిన సంతోషంగా స్వీకరిస్తాను. ఇంత ధీనముగా అభ్యర్థించడానికి గల కారణం, నేటి కాలపు క్రైస్తవులకు అపరిచితుడిగా ఉన్నటు వంటి ఆ ఏకేశ్వరుడైన అల్లాహ్ గూర్చి ఆ విక్టోరియా మహారాణి గారికి తెలియజేయడమే ప్రధానాకాంక్ష.”
(తోహ్‌ఫా ఖైసరియా, రూహాని ఖజాయిన్ సంపుటి 12, పుట 276, అనుబంధం).

అవతరించునట్టి మసీహ్ క్రైస్తవుల సిలువలను ముక్కలు ముక్కలు చేయును, పందులను చంపివేయును అని ఆ౦ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి చేశారు. కావున అట్టి భవిష్యవాణి ప్రకారం సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు నిజంగా క్రైస్తవుల సిలువకు చెందిన సిద్ధాంతాలన్నింటిని తిరిగి విశ్వసించుటకు యోగ్యతగా లేకుండా ముక్కలు ముక్కలు చేశారు. ఫలితముగా ఇక ఎన్నడు అవి జోడించబడనంతగా సిలువ సిద్ధాంతం ముక్కలు చెక్కలైనాయి.

మా లిటరేచర్‌లో ఈ విషయాలన్ని ఎంతో వివరముగా పొందుపర్చబడ్డాయి. అందుకే మేము ఇక్కడ కేవలం సూచన ప్రాయంగా పేర్కొన్నాము. ఇన్ని వాస్తవాల ముందు ఆంగ్లేయులే హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని మసీహ్ మౌవూద్ మరియు మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను నిలబెట్టారనే ఆరోపణ ఎంతో హాస్యస్పధముగా ఉంటుంది. తమ మతపరమైన సిద్ధాంతాలను, విశ్వాసాలను నాశనం చేయించుకోవడం కోసం, వారి దైవాన్ని మృతుడని చెప్పించుకోవడం కోసం, సాక్ష్యాలు, ఆధారాలతో క్రైస్తవ ఫాద్రీలకు నిద్ర లేకుండా చేయడం కోసమే ఆంగ్లేయులు హజ్రత్ మిర్జా గులాం అహ్మద్ ఖాదియాని అలైహిస్సలాం గారిని నిలబెట్టినారా?. ఆలోచించండి.

ఇది ఏ మాత్రం పసలేని, బలహీనమైన, అసత్యమైన, నిరాధారమైన, మూర్ఖత్వపు ఆరోపణ.

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు క్రైస్తవులకు వ్యతిరేకముగా ఎంతో గొప్ప జిహాద్ చేశారు. అట్టి జిహాద్‌ను గూర్చిన సారాంశాన్ని పైన పేర్కొన్నాము. ఇప్పుడు మేము అందుకు సంబంధించిన కొన్ని హుజూర్ (అ) గారి ఉపదేశాలను మీ ముందు ప్రస్తావించుతాము.

### మసీహ్ నామముతో ఈ భవధీయుడు అవతరించబడ్డాడు. తద్వారా క్రైస్తవ విశ్వాసాలను ముక్కలు ముక్కలు చేయబడును.

యక్షిరు స్సలీబ వ యఖ్‌తులుల్ ఖిన్‌జీర హదీస్ ప్రకారం చూసినచో సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దీ మౌవూద్ అలైహిస్సలాం గారి దైవ కార్యమేమనగా, వారు (అ) క్రైస్తవుల విశ్వాసాలను తునాతునకలు చేసి ఇస్లాం కోల్పోయిన పూర్వవైభవాన్ని తిరిగి సుస్థిరపర్చడం అని తెలుస్తుంది. కావున ఇక్కడ ఆలోచించి చూసినచో క్రైస్తవ విశ్వాసాలనే తునాతునకలు చేయు బాధ్యతను చేపట్టిన వ్యక్తిని ఆంగ్లేయులు తమ ప్రతినిధిగా నిలబెట్టగలరా?. వాస్తవమేమనగా హుజూర్ (అ)కు మసీహ్ వ మహ్దీ అనే బిరుధులు మరియు చాయచిత్ర ప్రవక్త అనే స్థాయిలు అల్లాహ్ తాలా వైపు నుండి లభించాయి. అంతేగాని ఆంగ్లేయులే వారికి నచ్చజెప్పి ప్రవక్తుత్వ ప్రకటన చేయించారనేది నిజంగా హాస్యస్పధమైన ఆరోపణ. సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాం తమ కర్తవ్యం మరియు తమ స్థాయిని గూర్చి తెల్పుటకు ఉచ్చరించిన పదాలను మీరు కూడ పరిశీలించండి.

“బరాహీనే అహ్మదియ్యలో ఎంతో సరళముగా వివరిస్తూ పొందుపర్చినట్లుగా ఈ భవధీయుడు ఇతర అనేక మహోన్నతుల స్వభావాలను పోలిఉన్నట్లుగా హజ్రత్ మసీహ్ గారి స్వభావికతతో కూడ ఒక ప్రత్యేకపోలికను పోలి ఉన్నాడు. అట్టి స్వభావికమైన పోలిక కారణంగానే మసీహ్ నామముతో ఈ భవధీయుడు అవతరించబడ్డాడు. తద్వారా క్రైస్తవ విశ్వాసాలను ముక్కలు ముక్కలు చేయబడును. కావున నేను సిలువను ముక్కలు ముక్కలు చేసి, పందులను చంపడానికి వచ్చాను. నేను ఆకాశం నుండి అవతరించాను. (నేను అవతరించునప్పుడు) నా కుడి ఎడమల వైపు పవిత్రులైన దైవదూతలు కూడ ఉన్నారు. నాకు తోడుగా ఉన్న మరియు నా కర్తవ్యంను పూర్తి చేయుటకు వచ్చిన వారిని అల్లాహ్ తాలా ప్రతి సత్యస్వభావుని మనస్సులోకి ప్రవేశింపజేయును. ప్రవేశింపజేస్తున్నాడు కూడ. ఒకవేళ నేను మౌనంగా కూర్చొని ఉన్నా, నా కలం లిఖించకుండా ఉన్నా, నాకు తోడుగా వచ్చిన ఆదైవదూతలు తమ పనులు మానుకోరు. సిలువలను ముక్కలు ముక్కలు చేసి, దైవంగా భావించబడే మానవ రూపాలను నలిపి వేయడానికి వారి చేతిలో పెద్ద పెద్ద సుత్తెలు ఉన్నాయి.”

**(ఫతహ్ ఇస్లాం, రూహాని ఖజాయిన్ సంపుటి 3, పుట 11, అనుబంధం)**

### మసీహ్ మౌవూద్ క్రైస్తవ ధర్మ విశ్వాసాలను ముక్కలు చేయును. .... మరల అవి ప్రళయదినము వరకు కూడ జోడించబడవు.

హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. “ సిలువను ముక్కలు ముక్కలు చేయడం అంటే కర్రతో లేదా వెండి, బంగారంలతో చేసిన సిలువలను ముక్కలు ముక్కలు చేయడం కాదు. ఇది తప్పుడు ఆలోచనల. ఇస్లామీయ యుద్ధాలలో ఇలాంటి సిలువలు ఎన్నో ముక్కలు ముక్కలైపోయాయి. దీని అర్థమేమనగా మసీహ్ మౌవూద్ క్రైస్తవ ధర్మ విశ్వాసాలను ముక్కలు చేయును. (అసత్యములని నిరూపించును.) ఆ తరువాత ప్రపంచంలో క్రైస్తవ ధర్మ విశ్వాసాలు వ్యాప్తి చెందవు. ఎంతగా ముక్కలు ముక్కలు అగును అనగా మరల అవి ప్రళయదినము వరకు కూడ జోడించబడవు.” (సత్యములని నిరూపించబడవు)

**(హఖీఖతుల్ వహి, రూహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 324)**

### ఈసా (అ) మరణంపైనే ఇస్లాం జీవితం ఆధారపడి ఉన్నది.

సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఆంగ్లేయుల దేవున్ని మృతుడిగా నిరూపించారు. ఖుర్‌ఆన్ మజీద్ సూక్తుల ద్వారా, అహ్‌దీస్‌ల ద్వారా, బైబిల్ ఆధారముగా, చారిత్రక ఘట్టాల ఆధారముగా. అంతేగాకా శ్రీనగర్‌లోని ఖానియార్ వీధిలో వారి సమాధి కూడ ఉన్నదని నినూపించారు. వారి దేవున్ని మృతుడని నిరూపించి, వారి ధర్మాన్నే సమాధి చేసిన ఇలాంటి వ్యక్తిని ఆంగ్లేయులు తమ స్వప్రయోజనాల కోసం నిలబెట్టగలరా?.ఇలాంటి తెలివి తక్కువ ఆరోపణల నుండి మున్సిఫ్ పత్రిక ఎంత దూరం ఉంటే అంత బాగుటుంది. ఈ క్రమంలోనే మేము హుజూర్ (అ) గారి ఒక ఉపదేశాన్ని మీ ముందు ప్రస్తావించుతాము.

“నేను ఎంతో నమ్మకముగా, దివ్యదృష్టితో ఎలుగెత్తి తెల్పు విషయమేమనగా, ఇతర మతాలను తుడిచివేయాలని, కేవలం ఇస్లాం ధర్మమునకు మాత్రమే ఆధిక్యతను ప్రసాధించాలని, బలాన్ని చేకూర్చాలని, సంకల్పించుకున్నాడు. కావున అల్లాహ్ యొక్క అట్టి సంకల్పాన్ని ఎదురించుటకు ఎవ్వరికి ధైర్యంలేదు, ఎవ్వరికి శక్తి లేదు. అతడు ఫఅలున్ ల్లిమా యురీద్. ముసల్మానులారా! గుర్తుంచుకోండి. అల్లాహ్ తాలా నా ద్వారా మీకు ఈ సందేశాన్ని ఇస్తున్నాడు. నేను ఆ సందేశాన్ని మీకు అందజేశాను. ఇకపై ఆ సందేశాన్ని వినడం, వినక పోవడం మీ ఇష్టం. హజ్రత్ ఈసా అలైహిస్సలాం మరణించారు, అవతరించి వలసిన మౌవూద్‌ను నేనే అని నేను అల్లాహ్ తాలాపై ప్రమాణ పూర్తిగా తెల్పుచున్నాను. ఇదే సత్యం. ఈసా (అ) మరణంపైనే ఇస్లాం జీవితం ఆధారపడి ఉన్నది. ” **(లెఖ్చర్ లుధియానా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 290)**

సయ్యదినా హజ్రత్ అఖ్దస్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. “ నేను గొప్ప గొప్ప ఫాద్రీలను ప్రశ్నించి చూశాను. వారందరు ఇలాగే సమాధానం ఇచ్చారు. అనగా మసీహ్ మరణించినచో మా ధర్మము సజీవంగా ఉండలేదు. ”

**(లెఖ్చర్ లుధియానా, రూహాని ఖజాయిన్ సంపుటి 20, పుట 264)**

**తదుపరి సంచికలో......**

# జుమా ప్రసంగము

జమాత్ ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితుల కారణంగా – ముఖ్యంగా పాకిస్తాన్ మరియు ఇతర దేశాలలో కొంతమంది తమ వాదనలను సమర్పిస్తూ చాలా కాలం నుండి ఓపిక పట్టుతున్నాము. ఇక మనం సహనం ప్రదర్శించడానికి బదులుగా, నిరసన కార్యక్రమాలకు పాల్పడినచో బాగుంటుంది అని నాకు లేఖలు వ్రాస్తున్నారు

ప్రవక్తలు స్థాపించిన సమాజాల యొక్క ప్రాథమిక మరియు అతి ముఖ్యమైన బాధ్యత అని, ఇది లేకుండా ఏ సమాజం పురోగతి సాధించదు లేదా ప్రపంచాన్ని వారి అడుగుజాడల్లో అనుసరించేలా చేయదు. . ఇంకా, గతంలో ఏ సంఘం కూడా ఈ బాధ్యతను నిర్వర్తించకుండా విజయం సాధించలేదని కూడ తెలిపారు.

"హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ పుస్తకాలలో కొన్నింటిలో కఠినమైన పదాలను ఉపయోగించారు , కావున మనం కూడ అలా కఠినముగా వ్యవహరించవచ్చును కదా?" అని ప్రజలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాక్యాలను గూర్చి ప్రశ్నించవచ్చును అని తెల్పుచూ ఇలా పేర్కొన్నారు. అటువంటి వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్తలు ప్రత్యేక హోదాను కలిగి ఉంటారనే విషయాన్ని అలాంటి వారు గుర్తుంచుకోవాలి.

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమయంలో ముస్లింలు ఎదుర్కొన్న కష్టాలే ఈ జమాఅత్ కూడా ఎదుర్కొంటుంది. ఒక వ్యక్తి ఈ జమాఅత్‌లోకి ప్రవేశించినప్పుడు, వారి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు వెంటనే వారితో సంబంధాలను తెంచుకోవడం మొదటి కష్టం. కొన్నిసార్లు తల్లిదండ్రులు మరియు తోబుట్టువులు కూడా శత్రువులుగా మారుతారు. అస్సలాము అలైకుం అని చెప్పడం మానేస్తారు మరియు వారి అంత్యక్రియలకు హాజరు కావడానికి కూడా నిరాకరిస్తారు. మేము అలాంటి కష్టాలను చాలా అనుభవించాము. "

చూడండి! అన్ని అక్రమ కార్యక్రమాల నుండి మరియు అవినీతి, అల్లరి ప్రదేశాలను నివారించడానికి మరియు అపవాదు తర్వాత సహనం పాటించాలని మీకు పదే పదే గుర్తు చేయమని నేను నియమించబడ్డాను. మంచితనంతో చెడుకు ప్రతిస్పందించండి మరియు ఎవరైనా అల్లరులు సృష్టించడానికి ప్రయత్నిస్తే, అక్కడి నుండి మీరు తప్పించుకోండి. "

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీవ్ర స్థాయికి చెందిన సహనాన్ని పాటించారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి కూడా పేర్కొన్నట్లుగా, తమ వ్యక్తిత్వం కోసం చాలా సహనాన్ని ప్రదర్శించారు. ప్రజల వాదనల ప్రకారం, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎక్కడైన కఠినముగా వ్యవహరించినచో అది సంస్కరణ ప్రయోజనం కోసం. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి (అ) ప్రసాదించిన హక్కు. అందరికీ ఈ హక్కు ఇవ్వబడదు. కాబట్టి, మనకు ఈ హక్కు లేనప్పుడు కూడ మనం కఠినముగా వ్యవహరించినచో సంస్కరణకు బదులుగా అల్లరులు అలజడులు పెరుగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

యేసు దేవుని సేవకుడని మరియు ఆయన దూత అని చెప్పినప్పుడు, వారు ఆయనను దేవుడిగా భావించి ఆగ్రహానికి గురయ్యారు. అయితే, దైవ ప్రవక్త (స) వచ్చి సత్యాన్ని వెల్లడించాడు. ఎవరినైనా తమ దేవుడిగా స్వీకరించి పూజించే వారు తమ నమ్మకాన్ని వదలివేయడం అంత తేలిక కాదు, అది చాలా కష్టం అన్నది సూత్రప్రాయమైన విషయం. క్రైస్తవుల ఈ సిద్ధాంతం వారిలో బలంగా పాతుకుపోయింది, కాబట్టి, పవిత్ర ప్రవక్త తమ ఊహాజనిత దేవుడిని మానవునిగా మార్చారని విన్నప్పుడు, వారు హుజూర్ (స)కి బద్ధ శత్రువులుగా మారారు."

**సయ్యద్నా అమీరుల్ మోమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 28 ఏప్రిల్ 2023 ( 28 షహాదత్ 1402) హదీఖతుల్ మహ్దీ ఆల్టన్, హెంపషైర్, యు.కే లో ప్రసంగించిన జుమా ప్రసంగం.**

أَشْهَدُ أَنْ لَا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُولُهُ
أَمَّا بَعْدُ فَأَعُوذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيمِ۔ بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ۔ اَلرَّحْمٰنِ الرَّحِيْمِ۔ مٰلِكِ يَوْمِ الدِّيْنِ۔
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ۔ اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ۔
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ۔

జమాత్ ఎదుర్కొంటున్న ప్రతికూల పరిస్థితుల కారణంగా – ముఖ్యంగా పాకిస్తాన్ మరియు ఇతర దేశాలలో కొంతమంది తమ వాదనలను సమర్పిస్తూ చాలా కాలం నుండి ఓపిక పట్టుతున్నాము. ఇక మనం సహనం ప్రదర్శించడానికి బదులుగా, నిరసన కార్యక్రమాలకు పాల్పడినచో బాగుంటుంది అని నాకు లేఖలు వ్రాస్తున్నారు. ఈ క్రమంలో హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి కాలంలో కొన్ని పరిస్థితులను ఉదాహరణగా పేర్కొంటున్నారు. హుజూర్ రజి కాలంలో కూడ జమాత్ నిరసన కార్యక్రమాలను చేపట్టారు. కొన్ని చోట్ల నిరసన కార్యక్రమాలు చేపట్టుటకు హుజూర్ రజి అనుమతి ఇచ్చారని కూడ పేర్కొంటున్నారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజికు ఆపాదించబడిన ఈ ప్రకటనలు అన్నియు తప్పుడు విషయాలే. వారు ఆ విషయాలను తప్పుగా అర్థం చేసుకున్నారు. ఎవరైనా కొన్ని సంఘటనలను చూసి ఉండవచ్చు లేదా చదివి ఉండవచ్చు, కానీ వాటిని తప్పుగా అర్థం చేసుకున్నారు. నిజానికి, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి చట్టం పరిదిలలో ఉంటూనే కొన్ని కార్యక్రమాలను చేపట్టినారు. అంతేగాని అర్థం పర్థం లేకుండా అల్లరి మూకలు చేసే ర్యాలీల వలే ర్యాలీలు తీయాలని అనుమతించలేదు. ఆం ఎక్కడైన ఎప్పుడైన ఏదైన నిరసన కార్యక్రమం చేపట్టదలచినచో వర్తమాన ఖలీఫాగారి అనుమతితోనే చేపట్టడం జరిగింది. అంతేగాని, ప్రతి అధికారి తన ప్రజలను ఒకచోట చేర్చి స్వతంత్రంగా నిరసన ప్రారంభించిన సందర్భం ఎక్కడ లేదు. ఏదేమైనా, విభజనకు ముందు, బ్రిటీష్ వారు భారతదేశాన్ని పరిపాలించినప్పుడు, కొంతమంది బ్రిటీష్ అధికారులు మరియు మరికొందరు శత్రు అధికారులు హజ్రత్ ముస్లే-ఎ-మౌవూద్ రజి ప్రసంగాలను రెచ్చగొట్టే ప్రసంగాలుగా అభివర్ణించుటకు లేదా చిత్రీకరించడానికి చాలాసార్లు ప్రయత్నించారు, తద్వారా హుజూర్ రజిను నిర్బందించవచ్చునని చూశారు. అయినప్పటికీ, వారు ప్రతి సందర్భంలోనూ విఫలమయ్యారు, ఎందుకంటే హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ఈ ప్రత్యర్థులకు మరియు ప్రభుత్వ అధికారులకు వారి అసలు రంగును చూపించేవారు ఆపై ప్రవక్తలు స్థాపించిన సమాజాలు సహనం పాటిస్తూ మరియు చట్టానికి కట్టుబడి ఉండటమే తమ బాధ్యతగా భావించాలని జమాత్‌కు సలహా ఇస్తూ తమ ప్రసంగాలను ముగించేవారు. ఈ విషయాన్ని స్వయముగా మన వ్యతిరేక అధికారులే తెలియజేశారు. ప్రసంగం మధ్యలో

తిరుగుబాటు మరియు అశాంతి అభద్రతలకు కారణమైన అధికరణలను ఆపాదిస్తూ ఈ రోజు మేము వారిని నిర్భందిస్తాము అని భావించేవారము. కాని ప్రసంగం ముగిసే వరకు ఆ ప్రసంగ దోరణి జమఅత్ సభ్యులు చట్టాలను ఉల్లంఘించకూడదనే రీతిలో మార్గనిర్దేశం చేస్తున్నట్లుగా మారేది. అలా ఆ శత్రు అధికారుల పథకాలను నీరుగారిపోయేవి. ఇస్లాం బోధనలకు మరియు హ[జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం బోధనలకు విరుద్ధముగా హుజూర్ రజి ఎలా నడుచుకోగల్గుతారు?. ఇది జరిగే పనికాదు.

హ[జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం అనేక సందర్భాలలో సహనంను పాటించమని, దుఆలు చేస్తుండమని జమాత్‌ను కోరారు. ముళ్ళు, రాళ్లతో కూడిన ఈ బాటల్లో నాతో పాటు నడవలేని బలహీనులు, ఓపికతో వ్యవహరించలేని వారు తమని విడిచిపెట్టి వెళ్లిపోవచ్చుని కూడ హుజూర్ (అ) స్పష్టంగా చెప్పారు.

(అన్వర్-ఉల్-ఇస్లాం, రూహానీ ఖజాయిన్ సంపుటి 9, పేజీలు. 23-24)

నిజానికి, ఈ సహనమే ప్రపంచవ్యాప్తంగా ఉన్న జమాత్ యొక్క విశిష్ట లక్షణం.

చాలా మంది రాజకీయ నాయకులు మరియు జర్నలిస్టులు నన్ను కూడ అడుగుతుంటారు. కాని నేను తరచుగా వారికి ఈ విధముగా సమాధానం ఇస్తాను, మనకు బాధ కలిగించే మరియు మనపై క్రూరత్వానికి పాల్పడే వ్యక్తులలో నుండే అహ్మదియ్యత్‌ను స్వీకరించుటకు వస్తుంటారు. మాపై క్రూరత్వంతో వ్యవహరించినా సర్వశక్తిమంతుడైన అల్లా దయతో ఆ ప్రజలే తిరిగి మాలో చేరుతుంటారు. మా వైఖరి కూడా వారి వైఖరి వలే ఉంటుంది. వారితో ప్రతీకారం తీర్చుకోవాలని ఉంటుంది. కాని, మేము నేటి కాలపు ఇమాంను విశ్వసించినాము. వారు (అ) మాతో మీరు శాంతియుతముగా ఉండుటకు, అల్లాహ్ తాలా అనుగ్రహాలకు వారసులగుటకు మీరు సహనంను పాటించండి అని మాకు బోధించారు.

ఆ చట్టం పరిదిలో ఉంటూనే మీరు ఖచ్చితంగా మీ హక్కులను పొందేందుకు ప్రయత్నించవచ్చు. కొన్ని సందర్భాల్లో, కొన్ని విషయాలను సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌కు వదిలేయమని మరియు ఎటువంటి చట్టపరమైన చర్యలు తీసుకోవద్దని, అల్లాహ్‌కే అప్పగించాలని వారు (అ) ఉద్భోధించారు. మరల ఇలా తెలిపారు. అల్లాహ్ తాలా స్వయముగా మనకు సహాయంను అందించుటకు వచ్చును. అతడు వచ్చాడు కూడ. కాబట్టి, ఇది ప్రవక్తల చరిత్ర. కావున మనం కూడ సహనంను పాటించాలనే హ[జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు మనకు బోధించారు. మొత్తానికి ఈ ప్రతిస్పందనకు వారు ఆశ్చర్యపోతారు. ఆపై శాంతియుతంగా జీవించే వారి నిజమైన ప్రతిస్పందన ఇలాగే ఉంటుందని ప్రశంసిస్తారు కూడ.

హ[జత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి ను ఆధారం చేసుకొని మాట్లాడేవారి కొరకు హ[జత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి గారి జుమా ప్రసంగాలను ఆధారం చేసుకొనియే వివరముగా వాస్తవాలను ప్రస్తావించుతాను. ఒక జుమా ప్రసంగంలో హ[జత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి సహనం యొక్క అర్థాన్ని చాలా వివరంగా వివరించారు. విడమర్చి చెప్పారు. నిజానికి, ఆ తర్వాత హుజూర్ రజి గారు ఉన్నత నైతిక విలువలపై జుమా ప్రసంగాల శ్రేణినే ప్రారంభించారు. వాటిని కూడ సహనపు అంశానికి అనుసంధానించారు. ఏది ఏమైనప్పటికీ, ఈ ఉపన్యాసం ఆధారంగా నేను ఆ అంశాలలో కొన్నింటిని వెలుగులోకి తెస్తాను. అదేవిధంగా, హ[జత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం గారు అనేక సందర్భాలలో సహనంను గూర్చి మనకు అందించిన మార్గదర్శకాలలో కొన్ని సారాంశాలను కూడా నేను మీకు అందజేస్తాను.

హ[జత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజియల్లాహ్ తాలా అనుహ్ గారు సహనం చాలా ముఖ్యమైన అంశంగా పేర్కొన్నారు. మరల ఇలా తెలిపారు. ప్రవక్తలు స్థాపించిన సమాజాల యొక్క ప్రాథమిక మరియు అతి ముఖ్యమైన బాధ్యత అని, ఇది లేకుండా ఏ సమాజం పురోగతి సాధించదు లేదా ప్రపంచాన్ని వారి అడుగుజాడల్లో అనుసరించేలా చేయదు. . ఇంకా, గతంలో ఏ సంఘం కూడా ఈ బాధ్యతను నిర్వర్తించకుండా విజయం సాధించలేదని కూడ తెలిపారు.

సహనం రెండు రకాలు. హ[జత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి మరింత వివరించారు. వారు రజి కొన్ని ఖుర్ఆన్ సూక్తుల విశ్లేషణలో ఈ విషయాన్ని తెలియజేశారు. మొదటి సహనం ఏమిటనగా, ఒక వ్యక్తికి ఏదో ఒకదానికి ప్రతిస్పందించగల సామర్థ్యం ఉన్నప్పటికీ, దానికి బదులుగా సహనం చూపడం ఒక రకమైన సహనం. రెండవ రకం సహనం, ఒక వ్యక్తికి దేనినైనా ఎదుర్కొనేందుకు శక్తి లేనప్పుడు.అందువల్ల సహనం ప్రదర్శించడం తప్ప మరొకమార్గం ఉండదు.

పోకిరీలు , అల్లరి మూఖలు మనలను బాధించినప్పుడు లేదా మనపై దౌర్జన్యం చేసినప్పుడు కూడ వ్యతిరేకులు వ్యవహరిస్తున్నట్లుగా మనం వ్యవహరించకుండా ఉండడం, అల్లాహ్ ప్రీతి కొరకు సహనాన్ని ప్రదర్శించడం వంటిది ప్రతిస్పందించే శక్తి ఉన్నప్పుడు ప్రదర్శించే సహనం అంటారు. అదే విధముగా సృష్టి పరమైన విపత్తులు ఎదురైనప్పుడు కూడ అల్లాహ్ ప్రీతిని ఆకాంక్షిస్తూ సహనం పాటించడం కృతజ్ఞతలు తెల్పడం వంటిది శక్తిలేనిప్పుడు ప్రదర్శించె సహనం. ఏదిఏమైనప్పటికీ, ఉర్దూలో సహనం అంటే కేవలం నిశ్శబ్దంగా ఉండటమే, కానీ అరబిక్‌లో దీనికి చాలా సమగ్రమైన అర్థం ఉంది. మనము అరబిక్‌లో అర్థాలను చూసినప్పుడు, సహనం యొక్క నిజమైన అర్థాలను మరియు విశ్వాసి సహనాన్ని ఎలా ప్రదర్శించాలి? అని విషయాలను మనం నేర్చుకుంటాము. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వివిధ ప్రదేశాలలో ఒక వ్యక్తి సహనంతో ఉండాలని ఆదేశించాడు. నిఘంటువు ప్రకారం 'సబర్' సహనం అనే పదానికి నిజమైన అర్థాలను దృష్టిలో ఉంచుకుని, ఈ ఆజ్ఞల వెలుగులో, 'సబర్'కి మూడు అర్థాలు ఉన్నాయని మనము చెప్పవచ్చును.

మొదటి అర్థం: పాపం నుండి దూరంగా ఉండటం మరియు మన మనస్సును అట్టి పాపాల నుండి అడ్డుకోవడం. రెండవ అర్థం ఏదేని సత్కార్యములను ధృడ నిశ్చయముతో కొనసాగించడం. మూడవ అర్థం అరుపులు అర్తనాధాల నుండి దూరంగా ఉండడం. ఉర్దూలో కూడ సాధారణముగా ఇలాంటి అర్థాలనే తీసుకోవడం జరుగుతుంది.

అందువల్ల, మొదటి అర్థం ప్రకారం మనిషిని ఆకర్షించే చెడులను దృఢంగా మరియు నిరంతరంగా ఎదుర్కోవాలి. అదే విధముగా భవిష్యత్తులో ఆకర్షించే పాపాలను కూడ ఎదుర్కొవడానికి సిద్ధముగా ఉండడం కూడ మానవుని కర్తవ్యం. అంతేగాని ఒకరు చాలా ఓపికగా ఉండడం, చేతులపై చేతులు వేసుకొని కూర్చోవడం మాత్రమే సహనం అనబడదు. నిరంతరం తమ అంతరంగాన్ని శుభ్రం చేసుకోవడమే నిజమైన సహనం. అటువంటి వ్యక్తులకు వారి ఊహలకు అందని మార్గల ద్వారా అల్లాహ్ సహాయం చేస్తాడు.

మన ప్రత్యర్థులు మనం సహనాన్ని విడిచిపెట్టి, వారిలాగే ప్రవర్తించాలని , తద్వారా వారు తమ లక్ష్యాలలో విజయం సాధించవచ్చునని కోరుకుంటారు. అయితే, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మీరు వివేకంతో వ్యవహరించాలని, మనం చెప్పేది అల్లాహ్ ఆజ్ఞలకు అనుగుణంగా ఉందో లేదో తెలుసుకోవడానికి మనల్ని మనం విశ్లేషించుకోవాలని మరియు తదనుగుణంగా ప్రవర్తించాలని ఆజ్ఞాపించాడు.

రెండవ అర్థంలో, ఒక వ్యక్తి వారు అప్పటికే చేపట్టే మంచి పనులను చేయడంలో స్థిరంగా ఉంటారని మరియు వారు ఇంకా నిర్వహించాల్సిన ఇతర సద్గుణాలను స్వీకరించడానికి కృషి చేస్తారని వర్ణించవచ్చు. ఇది కూడా ఒక రకమైన సహనం. వాస్తవానికి ఇది కూడ ఒక వ్యక్తికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సామీప్యాన్ని అందిస్తుంది. ఈ సామీప్యత బహిర్గతముగానే కనిపిస్తుంది. ఈ సామీప్యాన్ని బాహ్యముగా ప్రార్థనలతో పొందవచ్చు, దీని గురించి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ పవిత్ర ఖురాన్‌లో పేర్కొన్నాడు. వస్తయీనూ బిస్సబ్‌రి వస్సలాతి వ ఇన్నహా లకబీరతున్ ఇల్లా అలల్ ఖాషిఈన్ (బఖరహ్: 46) సహనం మరియు దుఆల ద్వారా అల్లాహ్ తాలా ను సహాయంను అర్జించుము. నిశ్చయముగా వినయపూర్వకమైన వారికి తప్ప ఇంతరులకు ఇది నిజంగా కష్టం."అల్లాహ్ పట్ల భయభక్తులు కలిగి, వినయపూర్వకంగా మరియు అల్లాహ్ ప్రసన్నతను కోరుకునే వారు మాత్రమే అటువంటి సహనాన్ని ప్రదర్శించగలరు.

తరువాత, మరొక సందర్భంలో, అల్లాహ్ ఇలా పేర్కొన్నాడు: వల్లజీన సబరూ బ్తిఘాఅ వజ్‌హి రబ్బిహిం వ అఖామూ స్సలాత వ అన్‌ఫఖూ మిమ్మా రజఖ్‌నాహుం సిర్రన్ వ్వ అలా నియ్యతన్ వ్వ యద్‌రూన బిల్ హసనతి స్సయ్యిఅత ఊలాఇక లహుం ఉఖ్‌బ ద్దారి (అ[రఅద్:23) "తమ ప్రభువు అనుగ్రహం కోసం పట్టుదలగా ఉండి, నమాజును పాటిస్తూ, మేము వారికి అందించిన దాని నుండి రహస్యంగా మరియు బహిరంగంగా ఖర్చు చేసి, చెడును మంచితో తిప్పికొట్టేవారు. అంతిమ నివాసంలో వీరికి అత్యుత్తమ ప్రతిఫలం లభిస్తుంది. ఈ నివాసం మరియు ఈ ప్రపంచం తాత్కాలికం. ఇక్కడ పరీక్షలు ఉన్నాయి, కానీ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను కోరుకునే వారికి చివరి మరియు శాశ్వతమైన నివాసం ఇవ్వబడుతుంది.

కాబట్టి, సంకల్పం, వినయం మరియు ప్రార్థనలతో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ప్రీతిని కోరుకునే మరొక పదమే సహనం. సర్వశక్తిమంతుడైన అల్లాహ్

బోధనలకు అనుగుణంగా మన స్థితిని మరియు మన జీవితాలను మార్చుకున్నప్పుడు మరియు అల్లాహ్ యొక్క ప్రసన్నతను సాధించడం మన లక్ష్యం అయినప్పుడు మాత్రమే ఇది సాధ్యమవుతుంది. ఇప్పటికే చెప్పినట్లుగా, సహనం యొక్క ఒక అర్థం ఏమిటంటే, ఆర్తనాదాలు, రోధనలు చేయకుండ ఉండడం. పరీక్షలు, అనారోగ్యం, ఆర్థిక నష్టం లేదా మరేదైనా ఇబ్బందుల ఎదురైన సమయంలో, "అల్లాహ్ ఇలా ఎందుకు చేసాడు" అని ఆందోళన చెందకూడదు, నిరాశతో విలపించకూడదు. ఇవి అసహనానికి సంకేతాలు.

అల్లాహ్‌పై ఫిర్యాదులు చేయడం పూర్తిగా తప్పుడు పద్ధతి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క అనుగ్రహం వల్లనే ఈ రోజు నేను వీటిని కలిగి తీసుకున్నచో ఏదో ఒకరోజు అధికముగా ఇస్తాడు. ఈ విధంగా ఆలోచించే వారు నిజమైన విశ్వాసులు. అల్లాహ్ యొక్క దృష్టిలో కూడ నిజమైన సహనాన్ని ప్రదర్శించే వారిగా పరిగణించబడతారు.

సహనానికి ఈ మూడు అర్థాలున్నాయి. అయినప్పటికీ, బలహీనత వలన లేదా ఏ విధమైన ప్రాపంచిక భయం వలన ఉండే ఫలితం సహనం కాకూడదని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క ప్రసన్నతను పొందడం కోసం మాత్రమే చూపెట్టే మౌనమే అది నిజమైన సహనంగా పరిగణించబడుతుంది, ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ యొక్క శుభములను ఆకర్షిస్తుంది.

ఒకవేళ ఎవరైన ఒక అధికారి లేదా రాజు చూపించే క్రూరత్వాన్ని ఎదుర్కొనలేక మౌనంగా ఉంటూ సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహనాన్ని ఆదేశించినందున నేను మౌనంగా ఉన్నాను ఉంటే, అది నిజమైన సహనంగా పరిగణించబడుతుంది. ఎవరైనా తమ ప్రాణాలకు భయపడి అలా చేస్తే, అది తప్పుగా పరిగణించబడుతుంది.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఆజ్ఞాపించాడు కాబట్టి మేము సహనాన్ని పాటించమని ఆదేశిస్తున్నాము.

అలా కాకుండా కేవలం ప్రతీకారం తీసుకోవాలను కుంటే, తమ ప్రాణాలను లెక్కచేయని అహ్మదీయులు ఎందరో ఉన్నారు. మనం ఒకసారి ఈ అణచివేతదారులకు ప్రతీకార రుచి చూపించగలము. చూపిస్తాము. కాని మనం అలా చేయలేము. ఎందుకంటే ఇది మనకు నేర్పబడిన బోధనలకు విరుద్ధంగా ఉంది. అలాంటి చర్యలను మేము తృణీకరిస్తాము. ఎందుకంటే అవి ప్రవక్తల సంఘాలకు తగినవి కావు. మనం బైఅత్ ప్రతిజ్ఞలో,అన్ని రకాల చెడుల నుండి మానవాళిని రక్షిస్తామని మనము వాగ్దానం చేసాము. ఇలాంటి చర్యలనుండి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనలను పూర్తిగా వారించారు.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజియల్లాహ్ కూడా సహనానికి సంబంధించి ఇలా తెలిపారు. ఒకరి చర్యల ద్వారా సహనానికి మరియు గౌరవం లేదా అవమానానికి మధ్య స్పష్టమైన వ్యత్యాసం బహిర్గతం కావాలి. సహనాన్ని ప్రదర్శించాలని విశదీకరించారు. ఉదాహరణకు, ఒకరు తన అవసరం కోసం డబ్బు అడగడానికి మరొకరి వద్దకు వెళితే, అతడు అతనిని దూషిస్తూ, అసభ్యకరంగా, సిగ్గులేనివాడా అని, అవమానపరిచినట్లయితే, అతడి వద్దకు వెళ్లిన వ్యక్తి నవ్వుతూ వాటినన్నింటిని పట్టించుకోకుండా, ఇప్పుడు నాకు అవసరం ఉన్నది, అందుకే నేను ఈ అవమానాలను భరించాలి అని ఆలోచించినచో అప్పుడు అది అగౌరవం, అవమానం అనబడుతుంది. అయినా కూడ కొన్నిసార్లు దేశం కోసం మరియు విశ్వాసం కోసం ఇలాంటి సందర్భాలలో సహనం చూపించాల్సి ఉంటుంది. మౌనంగా ఉండాల్సిన అవసరం ఉంటుంది. అలాంటి సహనానికి వ్యక్తిగత విషయాలతో సంబంధం ఉండదు. అందువల్ల, ఇది నిజమైన సహనంగా పరిగణించబడుతుంది. అంతేగాని అవమానం కాదు. ఉదాహరణకు, ఒకవేళ అలాంటి సందర్భాలలో ప్రతీకారం తీర్చుకున్నచో తన జాతి ప్రజలకు ఇబ్బంది కల్గవచ్చునని తెలిసినా కూడ అక్కడ దాడులు చేస్తే, సహనంను పాటించనిచో అతనిని మూర్ఖుడంటారు. ఎందుకనగా అలా అతడు తన జాతివారందరికి నష్టాన్ని తలపెట్టినవాడగును. కావున అతడు తన జాతి ప్రజల కోసం ప్రతీకారం తీసుకోకుండా, ప్రాపంచిక నష్టాన్ని నుండి కాపాడుటకు సహనంను పాటించినచో అది నిజమైన సహనంగా పరిగణించ బడుతుంది.

ఈ విషయాన్ని మనం ఎప్పుడూ గుర్తుంచుకోవాలి. ఎవరినైనా పోలీసులు అరెస్టు చేసినచో ఏదో ఒక విధమైన ప్రదర్శన చేయాలని లేదా సమావేశాలను ఏర్పాటు చేయాలని, ర్యాలీలు తియ్యాలని కొంత మంది చాలా ఉత్సాహంను ప్రదర్శిస్తుంటారు. ఇలాంటవన్ని తప్పుడు పనులు. ఇలాంటి చర్యలకు పాల్పడినచో వారిని ఇంకా ఇబ్బందులకు గురి చేయవచ్చునని ముందు నుండే ఎదురు చూస్తున్న శత్రువులకు అవకాశంను కల్పించినట్లు అవుతుంది. ముందు నుండే మనకు వ్యతిరేకముగా ఉన్న అధికారులతో సమావేశమై అహ్మదీయులను అదుపు చేయండి. వారి వ్యవస్థలపై మరిన్ని ఆంక్షాలను విధించుటకు ప్రయత్నాలు చేయండని లేదా ఇందుకోసం ప్రభుత్వాన్ని సహాయం కోరండి అని వేడుకుంటారు. నిజానికి ప్రభుత్వానికి చెందిన అనేక మంది ప్రత్యేకించి అధికులు మనకు వ్యతిరేకముగానే ఉన్నారు. వాస్తవానికి, కొంతమంది ప్రభుత్వ అధికారులు కూడా రహస్యంగా మన వ్యతిరేకులకు రక్షణ కల్పిస్తారు మరియు మద్దతు ఇస్తారు. ఇలాంటి సందర్భాలలోనే కపటులు కూడా లబ్ది పొందాలని చూస్తారు. ఇలాంటి పరిస్థితులలో ప్రతీకార చర్యల వలన పరిస్థితి మరింత దిగజారిపోవడాన్నే మనం గమనిస్తూ వచ్చాము. ఇది ఖచ్చితంగా జరుగుతుంది ఎందుకంటే, మాకున్న అనుభవం ఇది. ఈ విధమైన ప్రతీకార చర్యల ప్రదర్శించినప్పుడు. పరిస్థితులు మరింత భయంకరంగా మారిపోయాయి. మన జమాఅత్ చరిత్రలో కూడ ప్రతీకార చర్యల వలన ప్రయోజనం కంటే ఎక్కువ హాని జరిగిన సందర్భాలు ఉన్నాయి. కాని సహనంను కనబర్చి చట్టపరంగా పరిస్థితిని చక్కదిద్దే ప్రయత్నం చేసినప్పుడు వంద శాతం కాకపోయినా, చాలాసార్లు అది ప్రయోజనకరంగానే నిలిచింది.

. ఏది ఏమైనప్పటికీ, మేము కూడా ఈ సమాజానికి చెందినవారమే అనే సందేశాన్ని అందజేస్తాము. మేము కూడ తప్పుగా ప్రతిస్పందించే అవకాశాలు ఉన్నాయి. లేదా మాలో ఎవరైన ఇలా ప్రతి స్పందించవచ్చును. కాని మేము ఎప్పుడూ అలా చేయము.

ఎందుకంటే ఇది ఇస్లామిక్ బోధనలకు విరుద్ధం.ఈ విధానం క్రమంగా కొంత మంది అధికారులపై సానుకూల ప్రభావం చూపుతుంది మరియు చూపింది కూడ. ఇలాంటి అనుభావాలు ఎదురైనాయి కూడ. ఒకవేళ మనం అసభ్యతకు అసభ్యతతో లేదా క్రూరత్వంకు క్రూరత్వంతో ప్రతిస్పందించడం ప్రారంభిస్తే, మనం ఎవరికి బోధిస్తున్నామో వారిపై సానుకూల అభిప్రాయానికి బదులుగా ప్రతికూల అభిప్రాయాన్ని వదిలిన వారము అవుతాము. అలాంటప్పుడు, వారు మసీహ్ మౌవూద్ (అ) వచ్చి ఈ అహ్మదీయులలో ఎలాంటి సానుకూల మార్పును తీసుకవచ్చారని మేము వారి సంఘంలో చేరాలి. ఏ విధముగానైతే వారి వ్యతిరేకులు వ్యవహరిస్తున్నారో వీరు కూడ వారి వ్యతిరేకులతో అదే విధముగా వ్యవహరిస్తున్నారు కదా? అని ప్రశ్నించే హక్కు వారికి కల్గుతుంది.

సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు రసూలుల్లాహ్ ఆజ్ఞాపించినట్లు మరియు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు బోధించినట్లుగా, మరియు ప్రవక్తల సాంప్రదాయం, ప్రవక్తల సమాజాల సాంప్రదాయం ప్రకారం సహనం మరియు ప్రార్థనలతో మన కార్యకలాపాలను చేసుకోవాలి.

కాబట్టి, జమాఅత్ యొక్క ఉజ్వల ప్రయోజనం కోసం మనం తాత్కాలిక మరియు చిన్న చిన్న ఇబ్బందులను సహనంతో భరించాలని ఎల్లప్పుడూ గుర్తుంచుకోవాలి. నిజానికి, ఒక సందర్భంలో, హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి " కొన్ని సమయాల్లో మనం చట్టం తలుపు తట్టాల్సిన అవసరం లేదని, మనం కష్టాలను ఓపికతో భరించాలి" అని చెప్పారు.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి "హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారు తమ పుస్తకాలలో కొన్నింటిలో కఠినమైన పదాలను ఉపయోగించారు , కావున మనం కూడ అలా కఠినముగా వ్యవహరించవచ్చును కదా?" అని ప్రజలు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి వాక్యాలను గూర్చి ప్రశ్నించవచ్చును అని తెల్పుచూ ఇలా పేర్కొన్నారు. అటువంటి వారు సర్వశక్తిమంతుడైన అల్లాహ్ మరియు అతని ప్రవక్తలు ప్రత్యేక హోదాను కలిగి ఉంటారనే విషయాన్ని అలాంటి వారు గుర్తుంచుకోవాలి. ప్రాపంచిక కోణంలో చూసినచో , ఒక మేజిస్ట్రేట్ లేదా న్యాయమూర్తి ఒక దోషిని దొంగ అని నిర్ధారించగలరు. ఎందుకంటే ఇది వారి విధి మరియు వారి హక్కు, దీని ఆధారంగా వారు నేరస్థుడిని సంస్కరించే ప్రయత్నంలో శిక్షను నిర్ణయించగలరు. అయితే, ఇతరులను దొంగలుగా లేదా నేరానికి పాల్పడినట్లుగా ముద్ర వేసే హక్కు అందరికీ ఉండదు. వారు అలా చేస్తే, అది గందరగోళాన్ని సృష్టిస్తుంది. కాబట్టి, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రజలకు వారి బలహీనతలను చూపించి, వాటిని వెలుగులోకి తెచ్చి వారి సంస్కరణ కోసం మరియు వారి తప్పుడు ఆలోచనల నుండి ప్రజలను రక్షించడానికి అలా చేసారు. కాని వారి వ్యక్తిగత విషయానికొస్తే, ఈ అంశంను గూర్చి వారు (అ) ఇలా పేర్కొన్నారు:

గాలియాఁ సున్‌కర్ దుఆ దేతాహు ఉన్ లోగోఁకో

రహం హై జోష్ మే అవుర్ ఫైజ్ ఘటాయా హమ్‌నే.

వారి దూషణలు విన్న తర్వాత, నేను వారి కోసం ప్రార్థిస్తున్నాను. మేము మా కోపాన్ని అణచుకున్నాము కాబట్టి దయ పెరుగుతుంది."

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం మనకు బోధించిన బోధన ఇదే: ఇతరులు కలిగించే కష్టాలను మనం సహనంతో భరించాలి.

హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి జీవితం నుండి ఒక సంఘటనను ఉదాహరణ ఇచ్చారు. ఒకానొక సందర్భంలో హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం లాహోర్‌కు బండిలో ప్రయాణిస్తుండగా, నగరానికి చెందిన కొందను దుష్టులు హుజూర్ (అ) బండిపై రాళ్ళు విసరసాగారు. ఆ రాళ్ళు వచ్చి బండికి తగిలాయి. అది గుర్రపు బండి కావున చుట్టు మూయబడింది. అయినా కూడ హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ముఖపై ఎలాంటి కోపతాపల ఆనవాళ్ళు కూడ కనిపించలేదు. ఈ క్రమంలో కొన్ని రాళ్ళు కిటికీలో నుండి లోపలికి వచ్చాయి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ప్రదర్శించిన ఈ సహనం వలనే వందలాది వ్యక్తులు వారి (అ) జమాఅత్‌లో చేరారు. ఈ రోజు మనం ప్రదర్శించాల్సిన నైతిక లక్షణాలు ఇవే.

ఎవరైనా వ్యక్తిగత లాభంతో అన్యాయంగా ద్వేషం మరియు శత్రుత్వం లో హద్దులు మీరినచో మనం సహనంతో పాటు ప్రార్థనలు చేసినచో సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయంగా వారిని శిక్షిస్తాడు. ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో, మరియు హుజూర్ (స) మరియు హుజూర్ (స) అనుచరులు చూపిన సహనాన్ని చూసి అనేక మంది ఇస్లాంను స్వీకరించారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి చెప్పినట్లుగా, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కాలంలో కూడ హుజూర్ (అ) సహనాన్ని చూసి ప్రజలు జమాఅత్‌లో చేరినారు. (ఖుత్బాతే మహ్మూద్ రజి, సంపుటి 9, పుట 130-140)

నేడు కూడా ఇలాంటి దృశ్యాలను మనం చూస్తున్నాము . చాలా మంది జమాఅత్ చరిత్రను చూసి, తెలుసుకున్న తరువాత జమాఅత్‌లో చేరుతున్నారు అని నాకు కూడ వివిధ దేశాల నుండి నాకు లేఖలు వ్రాస్తారు.

మరొక సందర్భంలో, సహనం చూపించమని జమాఅత్‌ను ప్రోత్సహిస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా అన్నారు: "సహనం గొప్ప శ్రేష్ఠత. సహనం ప్రదర్శించేవాడు మరియు కోపంతో మాట్లాడనివాడు తన ఇష్టానుసారం మాట్లాడడు. బదులుగా, సర్వశక్తిమంతుడైన అల్లాహ్ అతని ద్వారా మాట్లాడతాడు. జమాఅత్ సహనాన్ని ప్రదర్శించాలి మరియు శత్రువు యొక్క క్రూరత్వానికి క్రూరత్వంతో లేదా అపవాదుతో దూషించకూడదు. నన్ను తిరస్కరించే వారు మర్యాదపూర్వకంగా మాట్లాడవలసిన అవసరం లేదు." వారు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం పేరును గౌరవంగా ఉచ్చరించాలేరు. మరల ఇలా తెలిపారు. " ఇందుకు అనేక ఉదాహరణలు ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం జీవితంలో చూడవచ్చు. సహనం లాంటిదేమీ లేదు, అయినా దానిని ప్రదర్శించడం చాలా కష్టమైన పని. సహనాన్ని ప్రదర్శించేవారికి సర్వశక్తిమంతుడైన అల్లాహ్ సహాయం చేస్తాడు.

(మల్ఫూజాత్ సంపుటి 8, పుట 200, ఎడిషన్ 1984)

మరల జమాఅత్ ఎదుర్కొంటున్న పరిస్థితులను వివరిస్తూ మరియు కొత్తగా చేరినవారి ఇబ్బందులను ప్రస్తావిస్తూ, ఓపికగా ఉండమని వారికి సలహా ఇస్తూ, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఇలా పేర్కొన్నారు: " ఆ॰ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సమయంలో ముస్లింలు ఎదుర్కొన్న కష్టాలే ఈ జమాఅత్ కూడా ఎదుర్కొంటుంది. ఒక వ్యక్తి ఈ జమాఅత్‌లోకి ప్రవేశించినప్పుడు, వారి స్నేహితులు మరియు కుటుంబ సభ్యులు వెంటనే వారితో సంబంధాలను తెంచుకోవడం మొదటి కష్టం. కొన్నిసార్లు తల్లిదండ్రులు మరియు తోబుట్టువులు కూడా శత్రువులుగా మారుతారు. అస్సలాము అలైకుం అని చెప్పడం మానేస్తారు మరియు వారి అంత్యక్రియలకు హాజరు కావడానికి కూడా నిరాకరిస్తారు. మేము అలాంటి కష్టాలను చాలా అనుభవించాము. " మరల ఇలా తెలిపారు. "ఇలాంటి కష్టాల వల్ల ఇబ్బంది పడే బలహీనమైన స్వభావాలున్న పురుషులు కూడా ఉన్నారని నాకు తెలుసు. అయితే, అలాంటి కష్టాలను అనుభవించడం అవసరమని గుర్తుంచుకోండి. మీరు ప్రవక్తలు మరియు సందేశహరులు కంటే గొప్పవారు కారు, వారందరూ కూడా ఈ కష్టాలను భరించారు. ఇలాంటి కష్టాలు సర్వశక్తిమంతుడైన అల్లాహ్‌పై విశ్వాసాన్ని బలపరచడానికి వస్తాయి " ఒకరి విశ్వాసాన్ని బలపరచడానికి కష్టాలు తలెత్తుతాయి, "పవిత్రమైన మార్పును కల్పించుకోవడానికి, మరియు ప్రార్థనలో నిమగ్నమై ఉండటానికి. కాబట్టి, మీరు ప్రవక్తలు మరియు సందేశహరుల అడుగుజాడల్లో నడవడం మరియు సహనం ప్రదర్శించడం అవసరం. మీకు ఎలాంటి నష్టం వాటిల్లదు.

మీరు సత్యాన్ని అంగీకరించినందుకు మిమ్మల్ని విడిచిపెట్టే స్నేహితుడు నిజమైన స్నేహితుడు కాదు. వారు నిజమైన స్నేహితులైతే, వారు మీ పక్కనే ఉంటారు. సర్వశక్తిమంతుడైన అల్లాహ్ స్వయంగా స్థాపించిన జమాఅత్‌ను మీరు ఎంచుకున్నందున మిమ్మల్ని విడిచిపెట్టిన వారితో మీరు కలహాలు మరియు విభేదాలకు పాల్పడకుండా మీరు వారి కోసం ఏకాంతంగా ప్రార్థించాలి." సర్వశక్తిమంతుడైన అల్లాహ్ ఈ ప్రజలకు తన దయ ద్వారా మీకు అందించిన అదే అంతర్దృష్టిని మరియు అవగాహనను ప్రసాదించాలని కూడా ప్రార్థించాలి. "అల్లరులు, గొడవలకు దూరంగా ఉండటమే కాకుండా వారి కోసం మీరు ప్రార్థించాలి. వారి పట్ల సానుభూతిని కూడ మనస్సులో కల్గియుండాలి. అప్పుడే వారు సత్యాన్ని గుర్తించేవారు అవుతారు. మరల ఇలా తెలిపారు. " "మీ పవిత్రమైన ఉదాహరణ మరియు అద్భుతమైన ప్రవర్తన మీరు సరైన మార్గాన్ని అనుసరించారని రుజువు చేయాలి.

చూడండి! అన్ని అక్రమ కార్యక్రమాల నుండి మరియు అవినీతి, అల్లరి ప్రదేశాలను నివారించడానికి మరియు అపవాదు తర్వాత సహనం పాటించాలని మీకు పదే పదే గుర్తు చేయమని నేను నియమించబడ్డాను. మంచితనంతో చెడుకు ప్రతిస్పందించండి మరియు ఎవరైనా అల్లరులు సృష్టించడానికి ప్రయత్నిస్తే, అక్కడి నుండి మీరు తప్పించుకోండి. "

అటువంటి ప్రాంతాన్ని విడిచిపెట్టి వెళ్ళమని పవిత్ర ఖురాన్ కూడ తెల్పుతుంది. "సున్నితత్వంతో ప్రతిస్పందించాలి. "తరచుగా, ఒక వ్యక్తి వారి శత్రుత్వంలో అత్యుత్సాహం చూపడం మరియు హానికరమైన వైఖరిని అవలంబించడం చేయవచ్చును. " అంటే, వారి వ్యతిరేకత అల్లరులకు కారణం కావచ్చు, "తద్వారా పక్కనే ఉన్నవారిని రెచ్చగొడుతుంటారు. అయితే, అలాంటి వ్యక్తులు ప్రతిస్పందనగా సున్నితత్వం మరియు దయను చూసినప్పుడు వారే సిగ్గుతో తలదించుకుంటారు. "నిజమే, ఈ రోజులలో చాలా మంది నిసిగ్గుగా మరియు క్రూరత్వంతో వ్యవహరిస్తుంటారు. కాని చాలా మంది సిగ్గుతో తప్పును తెలుసుకుంటారు. " వారు తమ వ్యవహారంపై సిగ్గుపడుతుంటారు, మరియు పశ్చాత్తాపం పడుతుంటారు.

గత జుమా ప్రసంగంలో బంగ్లాదేశ్‌లోని కొన్ని సంఘటనలను ప్రస్తావిస్తూ, మన కమ్యూనిటీకి చెందిన ఒక అబ్బాయికి ఎదురైన అల్లరిమూకల్లో ఒక అబ్బాయిని ఉదాహరణగా చెప్పాను. అతడు అల్లరి మూకాలో వచ్చాడు. ఆ వ్యక్తిని, "నువ్వు చేస్తున్న పని ఏమిటి? ఎవరి పేరుతో ఈ పని చేస్తున్నావు? " అని అడుగగా, ఆ అల్లరి చేసినవాడు ఏమి జరుగుతుందో గ్రహించి, తన చేతిలో ఉన్న రాయి లేదా ఇటుకను పడేశాడు. మరల ఇలా తెలిపారు. "సహనాన్ని ఎప్పుడూ విడిచిపెట్టవద్దని నేను మీకు పదే పదే సత్యంగా చెప్తున్నాను. సహనం ఒక ఆయుధం, ఫిరంగ్‌ల ద్వారా సాధించలేని పనిని సహనం ద్వారా సాధించవచ్చును. ఓర్పు మాత్రమే హృదయాలను జయించగలదు.

ఈ సంఘంలో భాగమైనప్పటికీ, ఒక సభ్యుడు మరొకరితో గొడవ పడ్డాడని తెలుసుకున్నప్పుడు నాకు చాలా బాధ కలుగుతుందని మీరు ఖచ్చితంగా గుర్తుంచుకోవాలి. నేను అలాంటి ప్రవర్తనను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను మరియు ప్రపంచానికి ఆదర్శంగా ఉండాల్సిన జమాఅత్ నిష్టాపరతను కాకుండా వేరొక మార్గాన్ని అవలంబించడాన్ని సర్వశక్తిమంతుడైన అల్లాహ్ కూడ ఇష్టపడదు. వాస్తవానికి, సర్వశక్తిమంతుడైన అల్లా ఈ విషయాన్ని ఎంత స్థాయిలో నొక్కిచెప్పాడో కూడా నేను మీకు తెలియజేస్తున్నాను, ఈ జమాఅత్‌లో ప్రవేశించిన తర్వాత, ఒక

| | |
|---|---|
| **అహదీస్ బోధనలు** | దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా సెలవిచ్చారు: **"ఒక సమాజానికి ప్రారంభములో నేను, అదే సమాజానికి చివరిలో ఈసా ఇబ్నే మరియం ఉన్నచో ఆ సమాజం ఎన్నడు నాశనం కాదు."** (కంజులుల్ ఆమాల్, హర్ఫ్ అల్ ఖాఫ్, కితాబుల్ ఖియామతు, బాబ్ ఖరూజుల్ మహ్ది, 38671) |

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| | |
|---|---|
| **అహదీస్ బోధనలు** | **"ఒక ముసల్మానుడి విశిష్ట లక్షణమేమనగా, తన ముసల్మాను సోదరుడిని చూసినప్పుడు అతని కోసం దగ్గరిగా కూర్చోవలెను." అనగా అతనికి కూడ కూర్చొవడానికి చోటును ఇవ్వవలెను.** (మిష్కాతుల్ మసాబిహ్, కితాబుల్ అదబ్, బాబుల్‌ఖియామ్, ఫసలుస్సాలిస్) |

దుఆ ఆశించువారు: *Muhammad Vazeer Ahmad sb Babu,*

వ్యక్తి సహనం మరియు ఓర్పుతో వ్యవహరించకపోతే, అతను ఈ జమాఅత్ సభ్యుడే కాదు." ఇది తీవ్రమైన హెచ్చరిక. మనం దీనిని ఎల్లప్పుడు గుర్తుంచుకోవాలి. మరల ఇలా తెలిపారు. "మీరు ఆగ్రహానికి గురి కావడానికి ఒక కారణం ఏమిటంటే, ప్రజలు నాపై అసభ్యంగా తిట్టడం". హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇలా తెలిపారు. ప్రజలు నన్ను నీచమైన పదజాలంతో దూషిస్తున్నారనే మీరు ఆగ్రహానికి గురవుతున్నారు.మరల ఇలా తెలిపారు. "అలాగైనచో ఈ వ్యవహారాన్ని దేవునికి అప్పగించండి. మీరు ఈ వ్యవహారంలో తీర్మాణం చేయలేరు. నా వ్యవహారాన్ని అల్లాహ్‌కు వదిలేయండి. వారి అపవాదు విన్నప్పుడు సహనం మరియు ఓర్పుతో వ్యవహరించండి. నేను ఎంతగా వారి దూషణలను వింటున్నానో మీకు తెలియదు. నీచమైన పదజాలంతో నిండిన లేఖలు తురుచుగా నాకు వస్తుంటాయి. కొన్నిసార్లు పోస్ట్‌కార్డ్‌ల మీద బహిరంగముగా దూషణలతో కూడిన పదాలను వ్రాస్తుంటారు. ఫైన్‌తో కూడ ఉత్తరాలు వస్తుంటాయి. వాటి పోస్టేజీ ఖర్చులను కూడ నేను చెల్లించాలి. " స్టాంపులు లేకుండా కూడ ఉత్తరాలు తపాలాలో పంపబడుతాయి. దానికి డబ్బులు చెల్లించవలసి ఉంటుంది. "ఉత్తరాలు తెరిచి చదివినచో తిట్లుతో నిండి ఉంటుంది. అసభ్యకరముగా ఉంటాయి. ఏ ప్రవక్తను కూడా ఇంత అసభ్యకరముగా దూషించలేదని నేను భావిస్తున్నాను. అబూజహల్ కూడ ఇలాంటి అసభ్యకరమైన పదాలను వాడి ఉంటాడని నేను అనుకోవడం లేదు. " వీరు దూషించే విధానాలను చూస్తే అబూజహల్ కూడ ఇలా దూషించి ఉండకపోవచ్చును. " అయితే, దీనిని భరించక తప్పదు. నేను సహనం పాటిస్తే, సహనం పాటించడం మీ బాధ్యత. చెట్టు కంటే కొమ్మ గొప్పది కాదు కదా!"

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం తీవ్ర స్థాయికి చెందిన సహనాన్ని పాటించారు. హజ్రత్ ముస్లేహ్-ఎ-మౌవూద్ రజి కూడా పేర్కొన్నట్లుగా, తమ వ్యక్తిత్వం కోసం చాలా సహనాన్ని ప్రదర్శించారు. ప్రజల వాదనల ప్రకారం, హజ్రత్ మసీహ్ మౌవూద్ (అ) ఎక్కడైన కఠినముగా వ్యవహరించినచో అది సంస్కరణ ప్రయోజనం కోసం. ఇది సర్వశక్తిమంతుడైన అల్లాహ్ వారికి (అ) ప్రసాదించిన హక్కు. అందరికీ ఈ హక్కు ఇవ్వబడదు. కాబట్టి, మనకు ఈ హక్కు లేనప్పుడు కూడ మనం కఠినముగా వ్యవహరించినచో సంస్కరణకు బదులుగా అల్లరులు అలజడులు పెరుగే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

